మ॥ పమునై దేడుల ప్రాయమందునె కవిత్వం బల్లగా నేర్చి నీ
పదపంకేరుహమే శరణ్యమని సంభావించి యెన్నో కృతుల్
ముదమారన్ విరచించి నీకిడితి సమ్మోదంబుతోఁ బ్రేమసం
పదలన్ జిల్కుచు నన్నుఁగావు శ్రితకల్పా! సత్యనారాయణా!

శా॥ దారిద్ర్యమ్ముఁ దొకార్చిచిత్తమునకున్ స్థైర్యంబుఁ జేకూర్చి ని
స్సారంబైన మదీయ జీవలత కుత్సాహంపు వర్షమ్ము నిం
పారన్ నిండుగ గూర్చి పేర్చి నను నత్యంతంబుఁగాపాడుమీ
కారుణ్యామృతపూరనూరితశుభాంగా ! సత్యనారాయణా !

శా॥ కన్నుల్ నిన్గనునట్లు చేతులు భవత్కైంకర్యమున్ జేయున
ట్లున్నావీనులు నీకథల్ వినెడు నట్టుల్ నాదు చిత్తమ్ము భ
క్తిన్నిన్నే భజియించునట్టుల ప్రసాదింపంగదే సద్వరం
బన్నా ! మంగళరంగసజ్జితదేహా ! సత్యనారాయణా !

మ॥ నగనీ లోకులు ప్రాతపక్కియననీ నాస్తిక్యమం చాడనీ
వెగటే చెందగనీ పిసాళియననీ వేజాడలం దిట్టనీ
వగపే బొందగనీ వినమ్రిత భవత్పాదాబ్జసేవామృతా
పగలో మున్గినవాఁడు లెక్కఁగొనఁడప్పా! సత్యనారాయణా !

మ॥ విదితప్రాజ్ఞి రహింప నేకపరనాపృత్తిక్రియన్ విద్యలం
బదునాల్గింటిని నేర్చు విజ్ఞుఁడును నానందంబుఁగానంగఁ బోఁ
వెదియో యార్తిఁగలంప దుఃఖపడు నెంతే నష్టుఁడౌగాక నీ
పదసంసక్తుఁడు గాంచఁ డార్తి సుజనాప్తా! సత్యనారాయణా !

మ॥ తమ యీమేనులు శాశ్వతమ్ములని నిర్ధారింతురో లేక పై
తమజీవమ్ములు వోవువేళను నిజద్రవ్యమ్ము మూర్ఖాళి మొ
త్తముగా వెంటను వచ్చు నంచునొ దయాదాక్షిణ్యముల్
వీడి। విత్తముకై నిత్యము దేవులాడుదు రనంతా! సత్య!

మ॥ సమయం బక్కరలేదు ముందుగను లెస్సన్ చీటి నంపించు నే
మములం గోరవు యోగ్యతాదు లనుకంపన్ దెల్పు సంశ్లాఘ్య
పత్రము లాశించవు భక్తి నమ్రిత నిసు ధ్యాసించినన్ జాలు
సౌమ్యముతో వారల బ్రోచు వేల్పువు గదయ్యా! సత్య!

మ॥ శతకంబన్న నిరాదరంబు గుణసంఛన్నముచొ కావ్యసం
తతులన్నన్ బరిహాస మాపయిని నిత్యస్తుత్యనీతిప్రభాస్వత
కోశమ్ములయందు సేవమును నెంతేఁ బొందు హిందూప్రజా
తతులన్ ధర్మపుపుంతఁ ద్రిప్పు పరమాత్మా! సత్య!

మ॥ అవనీమండలమండనాయిత యశోవ్యాప్తిప్రకాశల్ ధరా
ధవులే మగ్గిరి కాలగర్భమున కీద్రవ్యంబు లీమేని పై
భవముల్ సర్వము శాశ్వతం బనుచు లోభావింతురే కాని యి
య్యవి నిత్యమ్ములుగావటంచెఱుగరయ్యా! సత్యనారాయణా!

మ॥ కలికాలం బిది "దేవునై గురువునై" కాఁబట్టి నాబోటివా
రలె నీయునికి ద్రుఢీకరింపఁ దగువారల్ కాన నామీఁద నీ
లలితామేయకృపా కటాక్షతతులెల్లం బర్పిఁ రక్షింపు మా
వల నీకీర్తియు మిన్నుముట్టగలదప్పా! సత్యనారాయణా!

51005

శా॥ స్వాతంత్ర్యమ్ము లభించి నేఁటికిని నీశా! యిర్వదై షేండ్లు
ప్రీతిన్ సిల్వరుజూబిలీ సలిపి రీవిజ్ఞాను లవార లి
స్వాతంత్ర్యమ్మున కెట్టిభంగమిఁక నావంతైన రాకుండ సం
జాతప్రేమను బ్రోవవేడెద రమేశా! సత్య!

మ॥ అభివర్ణించితి చేతనైనగతి పద్యశ్రేణులతో నిన్ను నో
పరిసువా! దీన నలంకృతుల్ యతులు నావైప్రాస సలక్షణ
ప్రభవాల్ కల్గిన కల్గకున్న కరుణాపారీణతవ్ జూపి స
ద్విభవంబున్ పొనఁగూర్చు మత్కృతికి పృథ్విన్ సత్య!

మ॥ మతిమంతుల్ కవిసార్వభౌములు సుధామాధుర్యవాక్చాతురీ
తత సత్ప్రజ్ఞను పద్యమాలికలచేతన్ నిన్ను రంజింప; స
మ్మతిగా నీమెడ దోషదూషితవచోహారలన్ దగన్ వేయు న
జ్ఞత మన్నించి కృతార్థుఁ జేయు ముచితజ్ఞా! సత్య!

మ॥ జనసంఘమ్ము పఠించుమాత్రముననే సంతోషముం గూర్ప జా
లిన సద్భక్తిరసంబులుం గలిగి నీలీలావిలాసంబులన్
దనివారన్ మధురోక్తి గూర్చిన కవిత్వంబే కవిత్వంబు నొ
నఖి పెద్దల్ వచియింత్రుగాదె? శృతిగణ్యా! సత్య!

మ॥ జయకృష్ణా! జయకేశవా! జయరమేశా! దుష్టశిక్షావ్రతా!
జయవిష్ణూ! జయచక్రపాణి! జయవిశ్వవ్యాప్తనారాయణా!
జయశౌరీ! జయపద్మనాభ! జయవిష్వక్సేన! శిష్టావనా!
జయపీతాంబర! వాసుదేవ! కమలాక్షా! సత్య!

మ॥ అనుకూలాత్మ గలట్టి భార్యఁ లవాఁ డక్కాన లో మన్నఁదిన్యని సంతోషముఁ బొందు, భార్య ప్రతికూలాచారయేయైనచో ధనధాన్యమ్ములు భోగభాగ్యము లనంతంబయ్యు నీలోక మం దున నెప్డున్ యమలోకయాతనల నందున్ గాదె రామప్రభూ!

మ॥ కవియెంతే శ్రమకోర్చి యుత్సుకతమైఁ గావ్యంబునీవై మనో జ్ఞ వచోగుంఫనలన్ రచింపఁగ వితానవ్యాళయుల్ గొందఱం దెవిమో లేవని పాత్రతఁ పపక్కి యని యెంతేఁ గేలిగా వింతురీ యవివేకం బవినీతి మాన్పి యిరుమయ్యా! భక్తి రామప్రభూ!

మ॥ తనరాజ్యంబు నొసంగె నొక్కఁడు, నితాంతత్యాగి యొక్కండు మే నువఁ గండల్ తెగఁ గోసి యిచ్చె, మఱొకండున్ విందు ప్రాణాలతో డనె దానంబిడెఁ దన్ను నీతరత్రఖండంబందు మున్నిట్టినే లనెనేఁ దౌర! పరార్థవంచనమ్ము లీలా కేశి రామప్రభూ !

మ॥ పరమాన్నంబులు మెక్కి యుయ్యేలపైఁ బన్నుండి, ప్రీలిచ్చుక ప్పురపున్ పీడ్యములందికొంచుఁగవనంబుల్ తొల్లి గుప్పించియుం డిరఁటే యాంధ్రకవుల్ ప్రభూ! కాలఁతతిండిన్ గల్గునా బోటివాఁ డరసే! తానెట్లు నీవు మెచ్చునటు వ్రాయన్నేర్చు రామప్రభూ!

మ॥ తరుణుల్ తుంగతరంగ మాలికలు! సంతానమ్ము దంష్ట్రా భయం కర సత్వవ్రజ పూర్ణముల్ జలములై కన్పట్టు నద్దానినే ప్రరమామ్నాయ శిఖరహస్య విదులౌ బ్రహ్మణ్యమూర్ధన్యులె ల్లరు సంసారము సాగరంబునిరి లీలామర్త్య! రామప్రభూ!

శా॥ ప్రోదింగాంచిన యగ్రహారము లివామల్ దీసికొన్నార! మీ మీఁదన్ వేరొకదారిచూచుకొమఁటీ మీ యోగ్యతా పత్రముల్ భూదిం ద్రోయుఁడు మీ మొఱల్ వినఁగ దేవుండుండె, పొందన్న దే కాదా దక్కె ప్రజాప్రభుత్వకృతి సౌఖ్యస్ఫూర్తి రామప్రభూ!

# శ్రీ కృష్ణ శతకము

శ్రీమంతంబులు, సర్వమౌని జనసంసేవ్యంబు, లార్తావనో
ద్దామంబుల్, చదలేటిపుట్టువునకాధారమ్ము, లామ్నాయవా
క్ప్రామాణ్యంబులు, మోక్షమార్గ విభవప్రాప్తిప్రకర్షమ్ములో
స్వామీ! తావకపాదపద్మములు; కృష్ణా! భక్తబృందావనా!

మ॥ నినుఁ జింతించిన, విన్న, బేరుకొనినన్ నిర్మూలమైపోవఁ బా
పనికాయంబులటంచు శాస్త్రచయముల్ వల్కంగదా! నిత్యపో
వనజాతాక్ష! విధీశముఖ్య సురసేవ్యంబైన నీ నామచిం
తనమాహాత్మ్యముఁ దెల్పనాతరమె? కృష్ణా! భక్తబృందావనా!

మ॥ నినుబ్రహ్మాదు లెఱుంగలేరుగద తండ్రీ! సర్వలోకావనా!
వినయత్యాగ గరిష్ఠుఁడన్, విపులగర్విశ్రేష్ఠుఁడన్, లోభమో
హనికాయాదివరిష్ఠుఁడన్, దురితదూష్యవ్రాత భూయిష్ఠుఁడన్
గన నిన్నెట్టులు నాకుసాధ్యమగుఁ గృష్ణా! భక్తబృందావనా!

మ॥ చెవులందున్ సుధధారగాఁజిలుకు వంశీనాదముల్ వీనులన్
దవులన్ మోదరసంబులో మునుఁగలేదా బృందలో నెల్లపున్
భవదీయాద్భుతగానమాధురులఁ దెల్పన్ శక్యమా? నీసుగా
నవిశిష్టాంబుధి నోలలార్పననుఁ గృష్ణా! భక్తబృందావనా!

ఉ॥ సంతతభోగభాగ్యసుఖసంఘము గల్గుతటిన్ స్వశక్తి ! సి
ద్ధాంతములన్ వచించి తనదౌ ఘనతన్ బ్రకటించు; నంతలోఁ
జింతలు గల్గుసత్తటిని జేసినతప్పులు కప్పవెట్టివే
దాంతములన్ వచించు నరుఁడంతట నింతట సాయిశంకరా!

చ॥ కఱపిరి భక్తినీతిశతకమ్ములు పూర్వముపారశాలలన్
జిఱుతల కెల్ల, దాన గుణశేముషితో వికసించినారు, నేఁ
డఱిమఱి మానసీతినియమంబులు వీడిరి; మొక్కవంపఁగాఁ
నిరవగుఁగాని బ్రామ నయినసెట్టులువంగును? సాయిశంకరా!

ఉ॥ ఈషణముల్ త్యజించి, సకలేశ్వరునిన్ గని సర్వజీవసం
తోషమె నీకుఁ జాలఁ బరితోష మటంచుఁ దలంచుభక్తుఁడే
ద్వేషము, క్రోధ మాది యగువృత్తులఁ దా దరిఁ జేరనీఁడుపీ
యూషముఁ గ్రోలునాతఁడు పయోరుచు లెన్నునె?సాయిశంకరా

ఉ॥ పాయునుగిల్బిషంబులు,సహాయమువాయును, దుర్నిమిత్తముల్
వాయు, విచారసంతతులు పాయును బాయును దీర్ఘరోగముల్
డాయునుభోగభాగ్యములు డంబుగ డాయు మనోరథార్థముల్
పాయనిభక్తి నీపదముఁ బట్టినవారికి సాయిశంకరా!

*ఉ॥ నీదయలేనివారలకు నీముఖదర్శనభాగ్య మబ్బఁగాఁ
రాదని భక్తులెల్లరసము న్వినియుంటిని, నేఁటిదాఁక నీ
పాదసరోజదర్శనము ప్రాప్తముకాదు. ప్రయత్నలోపమా?
లేమ; దయామయా! కరుణ లీలగఁ దెల్పుము సాయిశంకరా!

---

* ఈ పద్యము వ్రాసిన తరువాత 1970 సెప్టెంబరులో శ్రీవారి దర్శనమైనది.

